

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 05-06-2026 | సంపుటి - 28 | సంచిక -10 | రూ : 4 | పేజీలు: 8





## ఎకరాకు కనిష్ఠం రూ.2.75 లక్షలు..

# గరిష్ఠం రూ.35 కోట్లు

- వ్యవసాయ భూములకు 50 నుంచి 100 శాతం పెంపు
- ప్లాట్లకు 1020 శాతం సవరణ
- నేటి నుంచి కొత్త మార్కెట్ విలువలు 2లో



# 9 నెలల్లో ఉదండాపూర్‌కు నీళ్లు

- ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- లక్ష్మీదేవిపల్లి జలాశయానికి భూసేకరణకు ఆదేశం 2లో






## తెలంగాణలో భారీ వర్షా లు జనజీవనం అస్తవ్యస్తం

- తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం
- లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో స్తంభించిన జనజీవనం 2లో

## జూన్ 4వ తేదీ ఏపీ చరిత్రలో

# చిరస్థాయిగా నిలిచిపోతుంది

- ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు సందర్భంగా చంద్రబాబు భావోద్వేగం
- రాష్ట్ర వికాసం కోసం ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చిన రోజు అన్న చంద్రబాబు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను తమ భుజాలపై పెట్టారని వ్యాఖ్య 2లో



## అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం

## స్తంభించిన ట్రాఫిక్

- మైత్రివనం ప్రాంతంలో అగ్నిప్రమాదం
- తొలుత ఆటబొమ్మల దుకాణంలో మంటలు
- క్రమంగా కేఎస్‌ఆర్ కాంప్లెక్స్‌కు వ్యాప్తి
- ఎలాంటి ప్రాణనష్టం లేదని పోలీసుల వెల్లడి
- పొగ కమ్మేయడంతో నిలిచిపోయిన ట్రాఫిక్ 2లో





2లో

## ఏపీ రాజ్యసభ సీట్ల పంపకం పూర్తి

# టీడీపీకి 3, జనసేనకు 1

- రాజ్యసభ సీట్ల పంపకాలపై కొలిక్కి వచ్చిన ఫార్ములా
- టీడీపీకి మూడు, జనసేనకు ఒక స్థానం కేటాయింపు
- ఈసారి బీజేపీకి దక్కని రాజ్యసభ అవకాశం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన సమావేశంలో తుది నిర్ణయం
- జూన్ 18న నాలుగు స్థానాలకు జరగనున్న పోలింగ్

## డీలిమిటేషన్ బిల్లు

# ప్రాంతీయ పార్టీలతో కేంద్రం మంతనాలు!

- డీలిమిటేషన్ బిల్లుపై కేంద్రం మరోసారి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం
- 2029 ఎన్నికల లోపే పూర్తి చేయాలని యోచన
- ప్రాంతీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు 2లో
- గతంలోని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి అడుగులు
- ఏకాభిప్రాయం కోసం ముందస్తు చర్చలు



## శ్రీవారి వైభోగం..

# మే నెలలో అన్నింటా రికార్డులే



- 25.46 లక్షల మందికి దర్శనభాగ్యం
- సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యం
- 1.12 కోట్ల మందికి అన్నప్రసాదాలు
- 1.21 కోట్ల లడ్డూల విక్రయం
- హుండీ ఆదాయం రూ.120 కోట్లు 2లో

# 9 నెలల్లో ఉదండాపూర్‌కు నీళ్లు

నాగర్‌కర్నూల్: వచ్చే తొమ్మిది నెలల్లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రధాన పనులు పూర్తి చేసి నార్లాపూర్ జలాశయం నుంచి ఉదండాపూర్ జలాశయం వరకు కృష్ణా జలాలు చేరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిలలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర జిల్లా మంత్రులతో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు పలు ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించిన సీఎం ఇంజినీర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. సమీక్షలో సీఎం ఏమన్నారంటే..

**భూసేకరణ బాధ్యత కలెక్టర్లదే**

''ప్రాజెక్టుల పూర్తికి మొదటి ప్రాధాన్యం కింద భూసేకరణ ప్రక్రియ పెట్టుకోవాలి. స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకుని భూసేకరణ పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే. వారు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిష్కరించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల కింద చేయాల్సిన భూసేకరణకు నెలకు రూ.500 కోట్ల చొప్పున ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఒక కార్యాచరణ ఏర్పాటు చేసుకుని ప్రణాళికాబద్ధంగా పునరావాసం పునర్నివాస చర్యలు కూడా పూర్తి చేయాలి' అని ఆదేశించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నార్లాపూర్ నుంచి ఉదండాపూర్ జలాశయం వరకు ఉన్న అవరోధాలేంటని సీఎం ఆరా తీశారు. 'ఈ ప్రాజెక్టులోని ఐదు జలాశయాల్లో పావు భాగం వరకు నీటిని నింపేందుకు అవసరమైన ప్రధాన పనులు పూర్తి చేయాలి. 23 నెలల్లో ఈ ప్రాజెక్టులో మిగిలిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులు పూర్తి చేయాలి' అని సీఎం ఆదేశించారు. ఇంజినీర్లు స్పందిస్తూ ఈ ప్రాజెక్టు కింద రూ.1,400 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలపగా.. కిస్తీల వారీగా అన్నీ విడుదల చేస్తామని సీఎం అన్నారు. ప్రతిపాదిత లక్ష్మీదేవిపల్లి జలాశయ నిర్మాణానికి భూసేకరణ చేపట్టాలి' అని ఆదేశించారు.

**కాలువలకు టెండర్లు పిలవండి**

కరవు పీడిత ప్రాంతాలకు నీటిని అందించే నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వేగంగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. 'నా నియోజకవర్గానికి ఇప్పటి వరకు కృష్ణా జలాలు పోవడంలేదు. త్వరగా పనులు చేయండి. రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయండి. వెంటనే కాలువలకు అంచనాలు సిద్ధం చేసి టెండర్లు పూర్తి చేయాలి' అని ఆదేశించారు. ఇంజినీర్లు స్పందిస్తూ ఈ పథకం కింద 6,400 ఎకరాలు అవసరం ఉండగా 4,200 ఎకరాల సేకరణకు ప్రకటన ఇవ్వగా.. 1,760 ఎకరాల సేకరణ పూర్తయిందని తెలిపారు. సీఎం స్పందిస్తూ సమస్యలను గుర్తించి త్వరగా పూర్తి చేసి పనుల్లో వేగం పెంచేలా చూడాలని ఆదేశించారు.

*** ఇరవై ఏళ్లయినా కోయిలసాగర్ పూర్తి కాదా**

కోయిలసాగర్ ఎత్తిపోతల పథకం పనులు ఇరవై ఏళ్లయినా పూర్తికాకపోవడం ఏంటని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పూర్తయేలా చూడాలన్నారు. ఇంజినీర్లు మాట్లాడుతూ గుత్తేదారు పనులు వదిలిపోవడంతో సమస్య ఏర్పడినట్లు తెలిపారు. తిరిగి టెండర్లు పిలిచినట్లు వివరించారు. రూ.150 కోట్ల నిధులు అవసరమని సీఎంకు తెలిపారు. జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంపైనా సీఎం ఆరా తీశారు. ఈ పథకంలోని గుడ్డెం దొడ్డి జలాశయ సామర్థ్యం పెంపు ఎంత వరకు వచ్చిందని అడిగారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం స్తంభించిన ట్రాఫిక్

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మైత్రివనం దగ్గర్లోని కేఎస్‌ఆర్ షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగాయి. తొలుత ఓ ఆటబొమ్మల దుకాణంలో చెలరేగిన మంటలు క్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ మొత్తం వ్యాపించాయి. పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వస్తువులు ఉండడంతో మంటలు వేగంగా అంటుకున్నాయి. మైత్రివనం ప్రాంతంలో అనేక ఆఫీసులు, కోచింగ్ సెంటర్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఉంటాయనే విషయం తెలిసిందే. మంటల ధాటికి ఆ ప్రాంతమంతా పెద్ద ఎత్తున పొగ అలముకుంది. రోడ్డు కనపడనంత తీవ్రంగా పొగ కమ్మేయడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నాయి. నాలుగు ఫైరింజన్లు మంటలను ఆర్పుతున్నాయి. మరోవైపు పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. మంటలు చెలరేగిన వెంటనే షాపింగ్ కాంప్లెక్స్‌లోని వారంతా బయటకు పరిగెత్తుకొచ్చారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని ప్రాథమికంగా పోలీసులు తేల్చారు. కానీ, చాలా దుకాణాలు దగ్ధం అవడంతో ఆస్తి నష్టం మాత్రం భారీగా ఉండే అవకాశం ఉంది. అలాగే షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మరోవైపు సమీపంలోనే మెట్రో స్టేషన్‌లో కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం లేదని అధికారులు తెలిపారు. సర్వీసులు యథావిధిగా కొనసాగుతున్నట్లు చెప్పారు.

## తెలంగాణలో భారీ వర్షాలు జనజీవనం అస్తవ్యస్తం

తెలంగాణలోని పలు జిల్లాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన కారణంగా అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో రహదారులపై వర్షపు నీరు ఉద్ధృతంగా ప్రవహించడంతో సాధారణ జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, కరీంనగర్ పట్టణం, హుజూరాబాద్, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో పాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల రోడ్లు వాగులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

## డీలిమిటేషన్ బిల్లు ప్రాంతీయ పార్టీలతో కేంద్రం మంతనాలు!

ఢిల్లీ : నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి తెచ్చే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. 2029 లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సున్నితమైన అంశం కావడంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా రాజకీయంగా ఏకాభిప్రాయం సాధించాలని ప్రభుత్వం యత్నిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రం ఇప్పటికే తమిళనాడుకు చెందిన డీఎంకేతో పాటు పలు కీలక ప్రాంతీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగానే చేసి ఉంది. ఆ గడువు ముగియనుండటంతో కొత్తగా పునర్విభజన చేపడితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగి, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోతాయనే తీవ్ర ఆందోళనలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను రూపొందించేందుకు కేంద్రం యత్నిస్తోందని సమాచారం. నిజానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. అయితే ఆ సమయంలో ప్రాంతీయ పార్టీల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఈసారి బిల్లును నేరుగా సభలో పెట్టకుండా, ముందుగానే విస్తృత అవగాహన కుదిరిన తర్వాతే తదుపరి అడుగు వేయాలని కేంద్రం భావిస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## శ్రీవారి వైభోగం.. మే నెలలో అన్నింటా రికార్డులే

తిరుపతి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మే నెలలో 25,46,168 మంది భక్తులు దర్శించుకున్నారు. 2025 మేతో పోలిస్తే అదనంగా 2,85,308 మందికి దర్శన భాగ్యం కలిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో ఇదో రికార్డు. ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)తో భక్తుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో ఇంత మందికి విజయవంతంగా దర్శనభాగ్యం కల్పించడం సాధ్యమైంది. నిత్య కైంకర్యాలు కొనసాగిస్తూనే.. క్యూలైన్ ఆగకుండా చర్యలు చేపట్టారు. 1.12 కోట్ల మందికి అన్నప్రసాదాలు అందించారు. 2025 మే నెలతో పోలిస్తే 15.71 లక్షలు అధికం. మే నెలలో హుండీ ఆదాయం రూ.120 కోట్లకు చేరింది. 1.21 కోట్ల లడ్డూ విక్రయాలు జరిగాయి. రికార్డు స్థాయిలో 14,38,385 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. బంగారు, వెండి డాలర్ల అమ్మకం, రిసెప్షన్ ఆదాయం సహా వివిధ విభాగాల్లోనూ తితిదే కొత్త రికార్డు నమోదు చేసింది.

**ప్రతి నిమిషం పక్కా లెక్క**

- మేలో ఒక రోజులో సర్వదర్శనానికి అత్యధికంగా 17 గంటల 24 నిమిషాలు కేటాయించారు.
- నడక మార్గాల నుంచి వచ్చే వారిని ఎప్పటికప్పుడు అంచనా వేసి, చర్యలు చేపట్టారు.
- క్యూలైన్లలో భక్తుల రద్దీ, కదలికల్ని అనుక్షణం గమనించారు.
- కంపార్ట్‌మెంట్లలోకి ప్రవేశించిన దగ్గర్నుంచి గంటలవారీ సమయాన్ని లెక్కిస్తూ.. ఎస్ఈడీ, ఎస్ఎస్‌డీ టోకెన్ల ఎంట్రీలను కెమెరా ఫుటేజీతో బేరీజు వేసుకుంటూ దర్శనానికి పంపారు.
- ఫలితంగా మే 24న ఒక్క రోజే అత్యధికంగా 98,058 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ నెలలోనే నాలుగు సార్లు 90వేల మార్కు దాటారు.

## ఎకరాకు కనిష్ఠం రూ.2.75 లక్షలు.. గరిష్ఠం రూ.35 కోట్లు

హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు (ప్లాట్లు), అపార్టుమెంట్లు (ఫ్లాట్లు), ఇళ్లకు కొత్త మార్కెట్ విలువలు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తున్నాయి. 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లన్నీ ఇక కొత్త విలువల ఆధారంగానే జరుగుతాయి. గురువారం నాటికే సవరించిన భూముల ప్రభుత్వ విలువలను కార్డ్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేశారు. బహిరంగ మార్కెట్లో అధిక ధరలు ఉండి.. ప్రభుత్వ మార్కెట్ విలువ తక్కువగా ఉన్నచోట్లనే ప్రధానంగా పెంపుదల చేశారు. పెద్దగా వ్యత్యాసం లేనిచోట్ల పాత విలువనే కొనసాగించారు. వ్యత్యాసం ఉన్నచోట్ల రాష్ట్రవ్యాప్తంగా సాగు భూములు, ఖాళీ స్థలాలకు మార్కెట్ విలువను 50100 శాతం పెంచారు. అపార్టుమెంట్లకు సంబంధించి 1020 శాతం వరకు పెంపుదల జరిగింది. కొన్ని ప్రాంతాల్లో పాత విలువనే కొనసాగించారు.

**ఎక్కువగా ఓఆర్ఆర్ లోపలే..**

రాష్ట్రవ్యాప్తంగా 92 వేల ప్రాంతాల్లో సవరణలు చేపట్టారు. వీటిలో ఎక్కువగా హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) లోపలివే ఉన్నాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ; థర్డ్‌పార్టీ మదింపు, ప్రముఖ ఆర్థికవేత్త అర్విండ్ సుబ్రమణియన్ నివేదికల ఆధారంగా శాస్త్రీయంగా అంచనా వేసిన తర్వాతే సవరణలు తీసుకొచ్చినట్లు రిజిస్ట్రేషన్ల శాఖ పేర్కొంది. రాష్ట్రంలో కనిష్ఠంగా భూముల ధర ఇంతకుముందు ఎకరా రూ.1.75 లక్షలు ఉండగా దాన్ని రూ.2.75 లక్షలకు పెంచారు. గరిష్ఠ విలువ బేగంపేట పైగాలో ఎకరా రూ.35.29 కోట్లుగా ఉంది. ఈ విలువలో మార్పు చోటుచేసుకోలేదు. భూముల ధరలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో 100 శాతం పెంచారు. కోకాపేట, నానక్‌రాంగూడ, కొంగర కలాన్, రాయదుర్గం, బుద్వేల్ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ పెరిగింది. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో సాగు భూముల విలువ కనిష్ఠంగా 50%, గరిష్ఠంగా 100% పెంచారు. కరీంనగర్‌లో పాత విలువలే కొనసాగుతాయి. గ్రామీణ జిల్లాలో కనిష్ఠ, గరిష్ఠ విలువలను సవరించారు. నిజామాబాద్ ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఇప్పుడున్న విలువలను మార్చలేదు. గ్రామీణ జిల్లాలో కనిష్ఠంగా 50%, గరిష్ఠంగా 75 శాతం పెంచారు. అపార్టుమెంట్లకు సంబంధించి పెద్దగా మార్పులు చేయలేదు. కనిష్ఠంగా 10%, గరిష్ఠంగా 20% వరకే పెంపుదల జరిగింది. ఓఆర్ఆర్ లోపల ప్రాంతాల్లోనే గరిష్ఠ పెంపును చేపట్టారు. ఓఆర్ఆర్ లోపలి, సరిహద్దు ప్రాంతాల్లో ప్లాట్ల విలువను 100 శాతం పెంచారు. ఉదాహరణకు కోకాపేట ప్రాంతంలో చ.గజం విలువ రూ.23,800 ఉండగా దానిని రూ.47,600కు పెంచారు. హనుమకొండ, కాజీపేట, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 5075 శాతం పెంపుదల జరిగింది. హెచ్ఎండీఏ వేలం పాటల్లో హైదరాబాద్ శివార్లలో పలుచోట్ల ఎకరా రూ.200 కోట్లు దాటగా.. ఆ ప్రాంతాల్లోనూ 100 శాతం పెంచారు. ప్లాట్లకు సంబంధించి హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెం.1, 12లలో చ.గజం రూ.1.16 లక్షలుగా నిర్ణయించారు. రాష్ట్రంలో స్థలాల అత్యల్ప విలువ చ.గజానికి రూ.600గా ఉంది. రాష్ట్రంలోని వాణిజ్య ప్రాంతాలను ప్రాతిపదికగా తీసుకుని మార్పులు చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మండల కేంద్రాలు, చిన్న పట్టణాల్లో భారం వేయలేదు. 100 అడుగుల రోడ్లు, హైవేలకు సమీపంలోని ప్రాంతాలను పరిగణనలోకి తీసుకున్నారు. పెంచిన కొత్త విలువలపై 6 నెలల అనంతరం మరోసారి సమీక్ష చేపడతారు. ఇప్పుడు అమల్లోకి తెచ్చిన కొత్త విలువలతో రిజిస్ట్రేషన్ల తీరు ఎలా ఉంది.. ఇంకా ఎక్కడైనా పెంపుదల చేపట్టాల్సి ఉందా.. ఎక్కడైనా ప్రజలపై భారం పడిందా.. వంటి అంశాలపై అధ్యయనం చేయనున్నారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.

**పెరిగిన విలువల ప్రకారమే..**

ఇప్పటికే రిజిస్ట్రేషన్ల కోసం రుసుం చెల్లించిన వారు తాజాగా పెరిగిన విలువల మేరకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్నవారికి అదనంగా చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఛార్జీలను చెల్లించేందుకు భూ భారతి పోర్టల్‌లో అవకాశం కల్పించారు.

**సందేహాలకు కాల్‌సెంటర్**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న భూముల విలువ 2021, 2022 సంవత్సరాల్లో నిర్ణయించినవి. తర్వాత సవరించలేదు. సుదీర్ఘ కసరత్తు అనంతరం భూములు, స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్ల మార్కెట్ విలువలను ప్రభుత్వం సవరించింది. ప్రజల నుంచి విజ్ఞప్తులు, సూచనలు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రిజిస్ట్రేషన్ల శాఖను ఆదేశించారు. ప్రజలు ఏవైనా సూచనలు, సలహాలు తెలియజేయాలన్నా, సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నా టోల్ ఫ్రీ నంబరు 1800 599 4788, వాట్సప్ నం. 82476 19983లలో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గం. వరకు సంప్రదించొచ్చని స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ సూచించింది.

**రిజిస్ట్రేషన్‌కు పాత ఛార్జీలే..**

భూములు, స్థలాలు, ఫ్లాట్ల ప్రభుత్వ విలువ సవరణతో అనధికార ధరలకు కళ్లెం పడటంతోపాటు విలువల క్రమబద్ధీకరణకు ఆస్కారం ఉంటుందని రిజిస్ట్రేషన్లశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్రంలో అమల్లో ఉన్న 7.5 శాతం ఛార్జీలతోనే రిజిస్ట్రేషన్లు కొనసాగనున్నాయి. ఈ ఛార్జీలకు సంబంధించి ఎలాంటి మార్పులు చేయలేదు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో (కార్డ్) చూపే మార్కెట్ విలువ ప్రకారం రిజిస్ట్రేషన్ల ఛార్జీని వసులు చేస్తారు. ఉదాహరణకు కొంపల్లి ప్రాంతంలోని ఒక అపార్టుమెంట్‌లోని 2 వేల చ.అడుగుల ఫ్లాట్‌ను కొనుగోలు చేస్తే.. చ.అడుగు పాత విలువ రూ.2,200 ఉండగా కొత్త విలువ రూ.2,700గా మారింది. పాత విలువ ప్రకారం ఆ ఫ్లాట్‌కు రూ.44 లక్షలు అవుతుంది. దానికి రిజిస్ట్రేషన్ల ఛార్జీ 7.5 శాతం ప్రకారం ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుం రూ.3.30 లక్షలు ఉండేది. ఇప్పుడు సవరించిన తర్వాత ఆ ఫ్లాట్ కొత్త విలువ రూ.54 లక్షలు అవుతుండగా చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ల ఛార్జీ రూ.4.05 లక్షలు అవుతుంది. వాస్తవానికి బహిరంగ మార్కెట్లో చదరపు అడుగు విలువ రెండింతలకు పైగా ఉంటోంది. ప్రస్తుత సవరణతో కొంతవరకు ధరల క్రమబద్ధీకరణ జరుగుతుందని అంచనా.

## జూన్ 4వ తేదీ ఏపీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలన విజయాన్ని నమోదు చేసి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పునాది పడిన రోజును గుర్తుచేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు. 2024 జూన్ 4వ తేదీ (ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు) ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ఐదేళ్లుగా సాగిన విధ్వంసకాండకు పూర్తిగా స్వస్తి పలికి.. రాష్ట్రాన్ని మళ్లీ వికాసం వైపు, ప్రగతి వైపు నడిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో స్పష్టమైన తీర్పునిచ్చిన రోజు ఇదని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక కీలక సందేశాన్ని ఇచ్చారు. ప్రజలు తమకు అప్పగించింది కేవలం 'అధికారాన్ని' కాదని.. కోలుకోలేని స్థితికి చేరిన రాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మించే ఒక 'గొప్ప బాధ్యతను' తమ భుజాలపై పెట్టారని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ప్రతిక్షణం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకే పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. సమాజంలో ఎలాంటి అసమానతలు లేని వాతావరణాన్ని నిర్మించడం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ అల్టిమేట్ గోల్ అని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని అటు ఆరోగ్యంగా, ఇటు ఆర్థికంగా బలోపేతం చేసి.. ప్రజలందరి ముఖాల్లో సంతోషం చూడాలన్నదే తమ ప్రభుత్వ దృఢ సంకల్పమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ రోజు రాష్ట్ర ప్రజలంతా గర్వపడేలా తాము పాలన సాగిస్తున్నామనే విషయాన్ని ఎంతో వినమ్రంగా ప్రకటిస్తున్నానని ఆయన అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు, రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, "జై ఆంధ్రప్రదేశ్" అంటూ చంద్రబాబు తన ట్వీట్‌ను ముగించారు.

## ఏపీ రాజ్యసభ సీట్ల పంపకం పూర్తి.. టీడీపీకి 3, జనసేనకు 1

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలకు సంబంధించి అధికార ఎన్డీఏ కూటమిలో సీట్ల పంపకం ఖరారైంది. కూటమిలోని ప్రధాన పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మూడు స్థానాలను తీసుకోనుండగా, జనసేన పార్టీకి ఒక స్థానాన్ని కేటాయించారు. ఈ సర్దుబాటులో బీజేపీకి ఈసారి అవకాశం లభించలేదు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు. ఈ భేటీలో మిత్రపక్ష నేతలతో చర్చించిన అనంతరం, సీట్ల కేటాయింపు నిర్ణయాన్ని సీఎం స్వయంగా వెల్లడించారు. మూడు పార్టీల నేతల ఏకాభిప్రాయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే రాజ్యసభ అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలం ఆధారంగానే ఈ కేటాయింపులు జరిపినట్లు స్పష్టమవుతోంది. అసెంబ్లీలో టీడీపీకి భారీ మెజారిటీ ఉండగా, జనసేనకు 21 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 18న నాలుగు రాజ్యసభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం వైసీపీకి చెందిన మూడు, టీడీపీకి చెందిన ఒక స్థానం ఖాళీ అవుతున్నాయి. అసెంబ్లీలో ఎన్డీఏ కూటమికి ఉన్న పూర్తి ఆధిక్యతతో ఈ నాలుగు స్థానాలనూ గెలుచుకోవడం లాంఛనప్రాయమే. కాగా, నేటి ఎన్డీయే సమావేశంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జూన్ 9న తిరుపతిలో 'సంక్షేమం', 12న అమరావతిలో 'సుపరిపాలన', 15న విశాఖపట్నంలో 'అభివృద్ధి' అనే అంశాలపై సభలు జరపాలని చంద్రబాబు సూచించారు.

# జనం వద్దకే పాలన.. చౌటుప్పల్‌లో వార్డు సభలు విజయవంతం

- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని 1, 2, 3, 12, 13వ వార్డుల్లో గురువారం వార్డు సభలు నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎం ఆదేశాలు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సాగిన సభల్లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ఇందిరమ్మ ఇళ్లు, వ్యర్థాల నిర్వహణపై వివరించారు. సీఐ మన్మథ కుమార్ సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. డా. కాటమరాజు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు కోసనం రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, బత్తుల వాణి, పాక చిరంజీవి సభలకు అధ్యక్షత వహించారు. ప్రజలు తమ సమస్యలు, అభివృద్ధి అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకే వేదికపైకి వచ్చి ప్రజల సమస్యలను ఆలకించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, నోడల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై అవగాహన



ప్రజాస్ఫూర్తి , జన్నారం : జన్నారం మండలం కలమడుగు గ్రామంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గురువారం జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత వంటి విషయాల పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరం ఉండాలని వాటికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రోడ్డుపైన ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బక్కయ్య, సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్,ఉపసర్పంచి లింగయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య పశువైద్యాధికారి శ్రీకాంత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధితుల పట్ల బాధ్యతగా మెలగాలి: ఎస్పీ రోహిత్ రాజు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చేవిధంగా పోలీసు సిబ్బంది బాధ్యతగా మెలగాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. చంద్రుగొండ పోలీస్ ను ఎస్పీ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అనంతరం క్రైమ్ ఫైల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా, తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి, స్టేషన్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విధానాలను అలవర్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. స్టేషన్‌కు వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి తక్షణమే వారికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం అక్రిడిటేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను అభినందించిన కలెక్టర్, మీడియా ప్రతినిధులు ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అక్రిడిటేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన మీడియా ప్రతినిధులకు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో కార్డులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సంబంధిత మీడియా ప్రతినిధులు నిర్ణీత సమయంలో కార్యాలయానికి వచ్చి తమ అక్రిడేషన్ కార్డులను స్వీకరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ఒక ముఖ్యమైన స్థంభమని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతోపాటు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు విశేష సేవలు అందిస్తున్నారని అన్నారు. మీడియా ప్రతినిధులు తమ వృత్తి నిబద్ధతను కొనసాగిస్తూ ప్రజలకు నిష్పాక్షిక సమాచారాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సమాచార, పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్వో ఫిల్టర్ మరమ్మత్తు పనులకు శ్రీకారం

* కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఆర్వో ఫిల్టర్ మరమత్తు పనులను చేయించి.. వార్డు ప్రజలకు త్వరలోనే ఫిల్టర్ ద్వారా త్రాగునీరు అందుబాటులోకి తెస్తానని కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. దివీస్ పరిశ్రమ, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ల సహకారంతో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు రాంనగర్ కాలనీలో ఆగిపోయిన ఆర్వో ఫిల్టర్ మరమ్మతు పనులను కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ గురువారం ప్రారంభించారు. మొదట బోరు మరమ్మతులను చేశారు. బోరులో సమృద్ధిగా నీరు ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల వాణి విప్లవ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్వో ఫిల్టర్ చెడిపోయిందని వార్డు ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. దివీస్ పరిశ్రమ సహకారంతోనే వాటర్ ఫిల్టర్ నిర్మించడంతో, వాటర్ ఫిల్టర్ మరమ్మత్తుల గురించి పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లానన్నారు. వెంటనే స్పందించిన యాజమాన్యం బోరు, ఫిల్టర్ మరమ్మతులను చేపట్టిందన్నారు. త్వరలోనే వార్డు ప్రజలకు ఫిల్టర్ వాటర్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కాల కుమార్ గౌడ్, చెవగోని వెంకటేష్ గౌడ్, మార్గం నర్సింహ్మా యాదవ్, చెరుకు అశోక్ గౌడ్, గూయని జంగయ్య, చెరుకు సాయి గౌడ్, దివిస్ ప్రతినిధి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను మా దృష్టికి తీసుకురండి

: 15వ డివిజన్ కార్పొరేటర్ సుప్రియ



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం 15వ డివిజన్ రామవరం క్లబ్ ఏరియాలోని పాత రామచంద్ర కళాశాల ప్రాంగణంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణం పార్కులో ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపడతామని, పారిశుద్ధ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి హరిత దీక్షకురాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం-పార్క్ అంబాసిడర్ నైనిక రజువా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆరోగ్య శాఖ అధికారి శ్రీ రామ్‌చందర్, ఎలక్ట్రికల్ ఎఫ్‌ఎం హేమంత్ బర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : జ్యేష్ఠ మాస సంకష్టహర చతుర్థి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని వినాయక్ గంజ్ 20వ వార్డులో గల గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, సిఐ సీతారాం ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణపతికి ప్రత్యేక పూజలు, అనంతరం శివయ్యకు అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, పట్టణ సీఐ సీతారాం, కోఆప్షన్ సభ్యుడు వావిలాల సుజీవన్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు వావిలాల సుజీవన్, కౌన్సిలర్లు కళ్యాణ్ కార్ దిలీప్ కుమార్, పినమౌని గోపాల్, బుర్రి శివ, మురళీమోహన్ (అప్పి) దంపతులు, పరిగి సాయిశ్వర్ రెడ్డి, వై.డి. అమర్నాథ్, వెంకట్ రెడ్డి, కోటిలింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరసింహులు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, కృష్ణయ్య దంపతులు, సాగర్‌కామాక్షి దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్‌లాల్ లాహోటి, చేగన్‌లాల్, కాకునూరి వెంకటేష్ గుప్తా, గోవింద్, ఆలయ పూజారులు పండిట్ రాజన్ శాస్త్రి, విష్ణు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా జనగణన జాబితా ఉండాలి

– సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జనగణన-2027 ప్రక్రియలో రూపొందించే జాబితా ప్రజల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూపర్‌వైజర్లతో గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జనగణన నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు కీలకమైన ప్రక్రియ అని అన్నారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సూపర్‌వైజర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి


* జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తిఅన్ని జిల్లా ప్రధాన అధికారులతో కలిసి 18 మండలాల ఎంపీడీవోలు మండల విద్యాశాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం నిర్వహణ విజయవంతం పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులను ప్రభుత్వ మండల ప్రాథమిక, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం అత్యాధునిక సౌకర్యాలు అత్యాధునిక విద్య నూతన టెక్నాలజీ ద్వారా విద్యను అందించడం జరుగుతుందని రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించడం కోసం ప్రత్యేక డైట్ మెనూ ప్రవేశ పెట్టడం జరిగిందని, క్రీడలు మానసిక ఉల్లాసం ప్రశాంతత వాతావరణంలో విద్యను అభ్యసించడం కోసం ప్రభుత్వ విద్యాసంస్థలు సిద్ధంగా ఉన్నాయని ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులకు పిల్లలకు తెలియజేసి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విధంగా కార్యక్రమాలను రూపొందించి నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అన్నివిభాగాల సంబంధిత అధికారులు, మండల కేంద్రాల నుండి ఎంపీడీవోలు ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

* కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పరిశ్రమల కేంద్రం, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), ప్రధాన బ్యాంకర్ల సమన్వయ శాఖకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారత, జీవనోపాధి అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ వినియోగంపై విస్తృతంగా చర్చించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న రుణాలు, సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ సదుపాయాలు మరియు ఇతర ప్రోత్సాహక పథకాల వివరాలను మహిళా సంఘాల సభ్యులకు తెలియజేశారు.మహిళా సంఘాలు సంప్రదాయ వృత్తులకు మాత్రమే పరిమితం కాకుండా ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన వ్యాపార అవకాశాలను అన్వేషించాలని సూచించారు. అదేవిధంగా మహిళా సంఘాల అభివృద్ధి, జీవనోపాధి కార్యక్రమాల పురోగతి, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించి మహిళా సంఘాలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం ద్వారా మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ మరియు ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎల్డిఎం వీరన్న ,ఏ డి జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, వ్యవసాయ అధికారి రమణారెడ్డి, హార్టికల్చర్ అధికారి హేమలత ,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి, కోశాధికారి, అలివేలు, జిల్లాలోని అన్ని మండల మహిళా సమాఖ్యల అధ్యక్షులు, ప్రతినిధులు , స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు

# గంజాయి రహిత జిల్లాగా మనమందరము కృషి చేయాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని జిల్లా పోలీసు అధికారి డాక్టర్ శబరీష్ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లాలో ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం నిఘా నిర్వహిస్తున్నాయని తెలిపారు. డీఎస్పీల పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది రాత్రి వేళల్లో విస్తృతంగా గస్తీ నిర్వహిస్తూ అనుమానాస్పద ప్రాంతాలు, నిర్జన ప్రదేశాలు, యువత ఎక్కువగా గుమికూడే ప్రాంతాలు, గంజాయి వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయి గుర్తింపునకు ఉపయోగపడే అత్యాధునిక 4000 గంజాయి టెస్టింగ్ కిట్లు ప్రస్తుతం జిల్లా పోలీసు శాఖకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఈ కిట్లను విధుల్లో భాగంగా వెంట తీసుకెళ్తూ అనుమానిత వ్యక్తులు లేదా పదార్థాలను అక్కడికక్కడే పరీక్షించి కేవలం 10 నిమిషాల్లో ఫలితాలు పొందగలరని చెప్పారు. దీంతో గంజాయి సేవిస్తున్న వారిని, గంజాయి కలిగి ఉన్న వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం మరింత సులభమవుతుందని తెలిపారు.గంజాయి, మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితంలోకి రావడానికి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఅడిక్షన్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. గంజాయి సేవించడం, నిల్వ ఉంచడం, విక్రయించడం లేదా రవాణా చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయం, వినియోగం లేదా రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 8712656999 నంబర్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

*** జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని శంకరంపేట ఆర్ మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి , హార్టికల్చర్ అధికారి,ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, స్వచ్ఛత పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ గ్రామ సభలో గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ అధికారి దేవకుమార్ , హార్టికల్చర్ అధికారి ప్రతాప్ సింగ్ ,సర్పంచ్ సంతోష నవీన్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యూ జె, ఐజేయు నల్గొండ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

*** అధ్యక్షుడుగా వంగాల శ్రీనివాసరెడ్డి,**



నలగొండ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జే,ఐజేయు, జిల్లా మహాసభలలో రాష్ట్ర అధ్యక్షుడు విరాహతాళి,రాష్ట్ర కార్యదర్శి రామనారాయణ,జిల్లా అధ్యక్షుడు, గార్లపాటి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి పులిమామిడి మహేందర్రెడ్డి, ల సమక్షంలో నల్లగొండ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ డివిజన్ టీయూడబ్ల్యూజే ఐ జె యు అధ్యక్షుడిగా వంగాల శ్రీనివాస్ రెడ్డి సాక్షి, ఉపాధ్యక్షులుగా ఉయ్యాల లింగయ్య ఆంధ్రప్రభ, చింత యాదగిరి లోకల్ గైడ్ తెలంగాణ, తెలగమల దశరథ ప్రజాపక్షం, ప్రధాన కార్యదర్శిగా కత్తుల యాదయ్య ఆంధ్రజ్యోతి, సహాయ కార్యదర్శులుగా సయ్యద్ మనం,కట్ట సుధాకర్ ఈనాడు,కోశాధికారిగా సోమచంద్రశేఖర్ మన సాక్షి,ల తో పాటు మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు ,ఏకగ్రీవంగా ఎన్నికైననూతన కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు విరాహతాళి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులుఅభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘ పటిష్టత తో పాటు జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర కమిటీ సూచనల మేరకు పోరాడుతామన్నారు, అలాగే జర్నలిస్టుల ఐక్యత కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తామన్నారు.

## కవ్వాల్ అభయారణ్యంలో "వనదర్శిని" కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి , జన్నారం : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జన్నారం కవ్వాల్ అభయారణ్యంలో స్థానిక ఎఫ్డిఓ రామ్మోహన్ ఆధ్వర్యంలో "వనదర్శిని" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జన్నారం, దండెపల్లి మండలాలకు సంబంధించిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎఫ్డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ, అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చెట్లు పెంచి పెంపొందించాలని పిలుపునిచ్చారు.అడవుల వల్ల మానవుని మనుగడకు, ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని అన్నారు. అడవుల వలన స్వచ్ఛమైన ప్రాణవాయువు, వర్షాలు వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.కవ్వాల్ అభయారణ్యంలో సుమారు 300 రకాల పక్షి జాతులు సంచరిస్తున్నాయని తెలిపారు. వన్యప్రాణులు, పక్షులకు తాగునీటి వసతి కల్పించేందుకు అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కవ్వాల్ అభయారణ్యం పులులకు మంచి ఆవాస కేంద్రంగా ఉంటుందని తెలిపారు. ఈ కవ్వాల్ పులుల అభయారణ్యం 2012 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు, దీనివల్ల గ్రామాల అభివృద్ధితో పాటు, అక్కడ నివసించే ఆదివాసులకు ఉపాధి అవకాశాలు కూడా ఎన్నో లభిస్తాయని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి కవ్వాల్ పులుల అభయారణ్యాన్ని ఒక ప్రధాన పర్యాటక ప్రాంతంగా తీర్చిద్దుతామని అన్నారు.అడవి లో చెట్లను నరకడం, వన్యప్రాణులను వేటాడడం, అక్రమ కలప రవాణా చేసే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జన్నారం, ఇందనపల్లి, ఎఫ్ఆర్ఓలు బాబా ఖాదర్ వలీ, లక్ష్మీనారాయణ ఎఫ్ఎస్ఓలు, ఎఫ్బిఓలు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార మార్గాన్ని చూపేలా గ్రామ సభలు ఉండాలి

*** 16వ డివిజన్ కార్పొరేటర్ మునగడప పద్మ**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ప్రజా సమస్యల పరిష్కార మార్గంగా గ్రామసభలు ఉండాలని, పరిష్కార మార్గం చూపని గ్రామసభలు ఎందుకని 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధికారులను ప్రశ్నించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆమె మాట్లాడుతూ గత గ్రామ సభలో తీసుకున్న సమస్యల కు సంబంధించి ఎంతవరకు పరిష్కారం చూపారో ప్రజలకు తెలపాలని ఆమె అధికారులకు ప్రశ్నించారు. గత ప్రజాపాలన గ్రామసభలో సామాజిక పింఛన్లు సంబంధించిన అప్లికేషన్లు స్వీకరించారని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున రెండవ తారీఖున సామాజిక కొత్త పెన్షన్ల పంపిణీ జరుగుతుందని ప్రజలు ఎదురు చూశారని, ఎందుకు పెన్షన్ల పంపిణీ చేయలేదో ప్రజలకు వివరించాలని ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ రాజు మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శివరాం, రామయ్య ,జవాన్ లక్ష్మణ్ ,ఆర్పీలు జానకి, కవిత ,ఏఎన్ఎం కవిత, తార ,శానిటేషన్ వర్కర్స్ శాంత, సందీప్ ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యానికి తావులేదు

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జాప్యం లేకుండా వేగవంతం చేసి నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మండలాల వారీగా పరిశీలిస్తూ గ్రౌండిం గ్, స్లాబ్, రూఫ్ స్థాయిలో ఉన్న ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయి లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. బేస్‌మెంట్ పనుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రూ ఫ్ స్థాయి లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్లాస్టరింగ్, వైట్‌వాష్ పనులు, రెండు పడక గదుల ఇళ్ల పరిశీలనలను సైతం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు అన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, డీఈలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి మరో అడుగు.. 62 రైతు సేవా కేంద్రాలకు లైసెన్సులు

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లో మహిళా శక్తికి మరో అడుగుగా ఒకే రోజు 62 రైతు సేవా కేంద్రాలకు లైసె న్సులు. జారీ చేయడం ప్రత్యేక ఘట్టమని జిల్లా కలెక్ట ర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఈపాస్ మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలను నిర్వహిస్తున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు సేవా కేం ద్రాలకు ఎరువుల లైసెన్సులతో పాటు విత్తనాలు, పురుగు మందుల విక్రయాలకు సంబంధించిన లైసెన్సులు కూడా మంజూరు చేసినట్లు వెల్లడించారు. రైతులకు అవసరమైన అన్ని సేవలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకు రావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నా రు. నిల్వలు, పంపిణీ, విక్రయాలకు సం బంధించిన ప్రతి లావాదేవీని కచ్చితం గా నమోదు చేయాలని, రికార్డుల నిర్వ హణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. రైతులతో సౌమ్యంగా, బాధ్య తాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం రైతు సేవా కేంద్రాల మహిళలకు ఈపాస్ మిషన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమం లో డీపీఓ అంబికా సోనీ, ఏపీడీ నూరు ద్దీన్, ఇతర అధికారులు, రైతు సేవా కేం ద్రాల మహిళలు పాల్గొన్నారు.

## జన్నారం విద్యుత్ శాఖ ఏఈ బదిలీ



ప్రజాస్ఫూర్తి , జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలం విద్యుత్ శాఖ ఏ.ఈ లచ్చన్నను కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కు బదిలీ చేస్తున్నట్లు ఉన్నత అధికారులు గురువారం ఆదేశాలు జారీ చేశారు.గత కొన్ని రోజులుగా జన్నారం మండలం లో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం, జన్నారం లో ఉండకుండా తన సొంత గ్రామం నుండి విధులు నిర్వహించడం, మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా పలు అంతరాయాలు జరిగిన కూడా పట్టించుకోకపోవడం, ప్రజల తన దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యం వహించడం,విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించి సమయానుకూలాన్ని పాటించకపోవడం, పలు రకాల ఆరోపణలు ఎదురుకోవడం వలన అధికారులు బదిలీ చేశారు. ఏ ఈ బదిలీ కావడంతో సబ్ ఇంజనీర్ ను ఇన్చార్జి గా నియమిస్తున్నట్లు ఉన్నత అధికారులు తెలిపారు.

## ఉద్యమకారుల గుర్తింపులో ఉద్యమ ఆకాంక్షలు ప్రతిబింబించాలి

*** అఖిలపక్ష సమావేశంలో బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్ డిమాండ్**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో కేవలం వ్యక్తులకే కాకుండా ఉద్యమ స్ఫూర్తి, ఆకాంక్షలు, పోరాట చరిత్రకు కూడా సముచిత గుర్తింపు ఇవ్వాలని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు ఉన్నతస్థాయి కమిటీ ఆధ్వర్యంలో, కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.బీఎస్పీ తరపున రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ సమావేశానికి హాజరై తమ సూచనలు, అభిప్రాయాలను కమిటీకి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


## ధాన్యం కొనుగోళ్లు, రవాణా పనులు వేగవంతం చేయాలి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా ప్రక్రియలను వేగ వంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.గురువారం నర్మెట్ట మండలంలోని వెల్దండ గ్రామం, బ చ్చన్నపేట మండలంలోని అలింపూర్, కొడవటూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. వెల్దండ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియ, ట్రక్ షీట్లు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్, లోడింగ్ పను లను నాలుగు రోజుల్లోగా పూర్తి చేయా లని సూచించారు. హమాలీలను మూ డు బ్యాచ్‌లుగా విభజించి పనులు నిర్వహించాలని, అదనపు ట్రాక్టర్లను వినియోగించి ధాన్యం రవాణాను వేగ వంతం చేయాలని తెలిపారు. అనంత రం అలింపూర్, కొడవటూరు గ్రామాల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు, నిల్వలు, రవాణా ఏ ర్పాట్ల పై ఆరా తీశారు. ఇప్పటివరకు 9 92 క్వింటాళ్ల ధాన్యం కాంటా పూర్తయిం దని అధికారులు వివరించగా, మిగిలిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రెం డు నుంచి మూడు రోజుల్లో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణా కోసం అదనంగా పది ట్రాక్టర్లను వినియోగించాలన్నారు. మిల్లులకు తరలింపు లో ఎలాంటి జాప్యం లేకుండా అ ధికారులు సమన్వయంతో పనిచేయా లని కలెక్టర్ సూచించారు. రైతులకు ఇ బ్బందులు తలెత్తకుండా కొనుగోలు, ర వాణా పనులను సకాలం లో పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

## నేడు స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి తిరుమల స్వర్ణ గిరి దేవస్థానంలో ఈనెల 5 న శుక్రవారం నాడు శ్రావణ నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటల 15 నిమిషాలకు తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణ గిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం ఉంటుందని దేవస్థాన నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు వేకువజామున స్వర్ణ గిరి దివ్య క్షేత్రం కు రావాలని అన్నారు గిరి ప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులందరూ ఇందు సాంప్రదాయ దుస్తులతో స్వామివారి పాదాల వద్దకు రావాలని కోరారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

* జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో విద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా ముందుకు పోతూ బడి బాట సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని, కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని, వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగు చర్యలు గైకొనాలని సూచించారు ,జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్యలేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ మ్యాన్" తేజస్ చేతిలో సూర్యాపేట మేకోవర్

* 99 రోజుల్లో జిల్లా రూపు మార్చిన యంగ్ కలెక్టర్




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ప్రభుత్వ ఫైళ్లు అలమరాల్లో దుమ్ము కొట్టుకుంటాయి. అధికారులు టేబుల్‌కే పరిమితం. ఇదే నార్మల్ స్టోరీ. కానీ సూర్యాపేటలో మాత్రం సీన్ రివర్స్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల టాస్క్ ఇస్తే, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ దాన్ని "మిషన్ ఇంపాజిబుల్" నుంచి "మిషన్ అచీవ్డ్"గా మార్చేశారు. ఆఫీస్‌లో కాదు, గ్రౌండ్‌లో కలెక్టర్ తేజస్ స్టైల్ ఒక్కటే "ముందు నేను దిగుతా, తర్వాత మీరు". మారుమూల తండా అయినా సరే, బైక్ ఎక్కినా సరే, సమస్య ఉన్న చోటికి స్వయంగా వెళ్తారు. ఉదయం 7 గంటలకు గ్రామంలో ఉంటారు, రాత్రి 10 దాటినా రివ్యూ మీటింగ్ పెడతారు. సిబ్బంది మొదట విసుక్కున్నా, తర్వాత "సార్ ఉత్సాహమే మాకు మోటివేషన్" అని ఒప్పుకున్నారు. 99 రోజుల్లో సూర్యాపేట ఏం సాధించింది?.... 1.3 లక్షల కిలోల చెత్త క్లియర్ , 4,443 పెండింగ్ ఫైళ్లు డిస్పోజల్ , 1,910 ఆఫీసులు మెరుగు 1.28 లక్షల మంది సిబ్బంది డైరెక్ట్ ఇన్వాల్వ్ . పరిశుభ్రత నుంచి పర్యావరణం, రైతు సమస్యల నుంచి మహిళా సాధికారత వరకు 10 సెక్టార్లలో ఒకేసారి పని జరిగింది. కలెక్టర్ తేజస్ ఫాలో చేసిన ఫార్ములా సింపుల్: చూడడం వినడం రివ్యూ చేయడం . గ్రామ సభల నుంచి జిల్లా సమావేశాల వరకు 5 దశల్లో అమలు చేసి, చివరికి సూర్యాపేటను రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలిపారు.ఇప్పుడు పక్క జిల్లాల కలెక్టర్లు ఫోన్ చేసి "బ్రో, మీ ఫార్ములా చెప్పండి" అంటున్నారట. 99 రోజుల్లో సూర్యాపేటకు కొత్త ముఖం ఇచ్చిన తేజస్ నంద్ లాల్ పవార్‌ను జనం "మా సూపర్ కలెక్టర్" అని పిలుచుకుంటున్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే టి. యం. యు లక్ష్యం

* రాష్ట్ర కార్యదర్శి థామస్ రెడ్డి




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట ఆర్టీసీ డిపో టి యం యు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక సూర్యాపేట పబ్లిక్ స్కూల్ యందు టి. యం. యు ఆర్టీసీ కార్మికుల సమావేశం సమావేశం పిండిగ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మజ్దూర్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బి. పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి జి అంజయ్య, జిల్లా కార్యదర్శి ఎస్. సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వములో విలీనం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ పనిచేస్తుందని చెప్పారు. అనంతరం సూర్యాపేట డిపో కమిటీని ఎన్నుకున్నారు. డిపో చైర్మ న్ గా దంతాల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గరిణే ఏకాంబరము , అధ్యక్షులుగా చింతల రాంబాబు, డిపో కార్యదర్శిగా మాచర్ల లచ్చయ్య, సహాయ కార్యదర్శులుగా డి నాగా చారి, కోశాధికారిగా కక్కిరేణి రాంబాబు, గ్యారేజీ సెక్రటరీగా మల్లయ్య, మహిళ సంయుక్త కార్యదర్శిగా జి సైదమ్మ, ముఖ్య సలహాదారులు యం. వెంకన్న, కె. సుధాకర్, కె. ఆర్ చారిలతో పాటు పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ ఏ సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని తెలిపారు.

# సర్వారంలో అగ్ని ప్రమాదం



* రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం
* తగులబడిన నాలుగు గడ్డివాములు

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం మిట్ట మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో ఊరి బయట ఉన్న స్కూలు వద్ద ఒక్కసారిగా నాలుగు గడ్డివాములలో మంటలు రావడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. ఏం జరుగుతుందా అని చూసేసరికి ఒక్కసారిగా నాలుగు గడ్డివాములపై మంటలు లేస్తూ ఉండడం కనిపించింది. వెంటనే సమయస్ఫూర్తితో ఎస్ఈపిఎల్ స్టోన్ క్రషర్ యాజమాన్యానికి సమాచారం అందించి వెనువెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమయస్ఫూర్తితో స్పందించిన ఎస్ఈపిఎల్ సిబ్బంది మరియు అగ్నిమాపక సిబ్బంది ఆలస్యం చేయకుండా ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగింది. ఈ ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో గుమ్మడెల్లి శ్రీను, గుమ్మడెల్లి బిక్షం, గుమ్మడెల్లి మట్టయ్య, మామిడి మట్టయ్యలకు చెందిన నాలుగు గడ్డివాములు సుమారు 40 ఎకరాల గడ్డి అందాజా రెండు లక్షల రూపాయల విలువ గల గడ్డి తగలబడిపోయింది. పశువుల నోటి కాడ గడ్డి తగలబడుతుండటంతో దానిని కాపాడలేక ఇటు వదులుకోలేక విలవిల్లాడి పోయారు. ప్రభుత్వ అధికారులు వెంటనే పరిశీలన జరిపించి గడ్డికి నష్టపరిహారం అందేలాగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ధాన్యం రవాణా వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,రవాణా ప్రక్రియ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రా ల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన గోదాములు, రైస్ మిల్లులకు తరలించా లని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. అదనపు వాహనాలను కేటాయించి రవాణా ప్రక్రి యను మరింత వేగవంతం చేయాలని సూచించారు. గురువారం జిల్లా సమీ కృత కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవె న్యూ) బెన్ షా లోమ్ తో కలిసి ధాన్యం కొనుగోళ్ల పురోగతి పై కలెక్టర్ సమీక్ష స మావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వారీగా కొనుగోళ్లు,రవాణా,అన్లోడింగ్ ప్ర క్రియల పై క్షుణ్ణంగా సమీక్షించారు. జిల్లా లో ఇప్పటివరకు 30,164 మంది రైతు ల నుంచి 1,91,775.700 మెట్రిక్ టన్ను ల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అం దు లో 1,83,606.080 మెట్రిక్ టన్నుల ను ఇప్పటికే మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే 29,317 మం ది రైతుల ఖాతాల్లో రూ.348.99 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. మరోవైపు 1,51,739 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేసినట్లు చెప్పారు. ఎక్కువ ధాన్యం నిల్వ ఉన్న కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, అదనపు లారీలు, ట్రాక్టర్లను కేటాయించి బస్తాల లోడింగ్ ను వేగవంతం చేయాలని అధికారుల ను ఆదేశించారు. మిల్లుల వద్ద నిలిచి పోయిన వాహనాలను వెంటనే అన్లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపిం చేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వెల్దండ, వడ్లకొండ, అశ్వారావు పల్లి, రామన్నగూడెం, ఏడునూతుల,పాకాల, చిల్పూర్, నష్కల్, రాజవరం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలకు అద నపు వాహనాలను పంపించి రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదే శించారు. గన్ని సంచులు సరిపడా అం దుబాటులో ఉంచడంతో పాటు, అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఓ భాస్కర్, డీఎంఓ రామకృష్ణ, పౌరసరఫ రాల సంస్థ డీఎం హతిరామ్, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి,డీసీఓ కరుణ, రవాణా శాఖ అధికారి శిల్ప, వ్యవసాయ శాఖ అధికా రి అంబికా సోనీ తదితర అధికారులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ విగ్రహం


# బిస్మెంమెంట్ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

* బర్రె జహంగీర్

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : బాబు జగ్జీవన్ విగ్రహం బీస్మెంటు కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తక్షణ మరమ్మతులను చేపట్టాలని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ అని వారన్నారు గుర్తు తెలియని వ్యక్తులు బీస్మెంటును ధ్వంసం చేయడం సరి అయినది కాదని వారన్నారు జిగ్జీవన్ రామ్ విగ్రహం పరిసరాలను పరిశుభ్రంగా సురక్షితంగా ఉంచడం సంబంధిత అధికారుల బాధ్యత అని మున్సిపల్ అధికారులు మరమ్మతులను చేపట్టాలని కోరారు. అలాగే మున్సిపల్ చైర్మన్ ఆర్డీవో తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్దకు వచ్చి పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కకునూరి మహేందర్, బానోతు భాస్కర్ నాయక్, కుతాడి సురేష్,. శివ , బండారు శివశంకర్, చుక్క స్వామి, సందెల సుధాకర్, బాలస్వామి, ప్రేమ్ కుమార్, మహేష్ , అశోక్, సందీప్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షం రైతులకు శాపం..

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షార్పణం



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లో గురువారం కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన వేలాది ధాన్యం బస్తాలు వర్షపు నీటిలో తడిసి ముద్దవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను విక్రయానికి సిద్ధం చేసిన రైతులు ఒక్కసారిగా నష్టాల పాలవడం తో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా లోని పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తా లు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉండటం తో ఈదురు గాలులకు తార్పాలిన్లు ఎగి రి పోగా,వర్షపు నీరు ధాన్యాన్ని పూర్తిగా తడిపేసింది. కొనుగోలు ప్రక్రియ లో జా ప్యం, రవాణా సమస్యలు, గోదాముల కొరత కారణంగా ధాన్యం ఎక్కువ రోజు లు కేంద్రాల వద్దే నిల్వ ఉండటమే ఈ పరిస్థితికి కారణమని రైతులు వాపోతున్నారు. అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం నాణ్యత దెబ్బతిని మార్కెట్ విలువ తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన పెట్టుబడులు, దిగుబడుల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ నష్టం మరింత ఆర్థిక భారంగా మారిందని చెబుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చే యాలని, నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలని రైతు సంఘా ల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పు నరావృతం కాకుండా కొనుగోలు కేంద్రా ల వద్ద శాశ్వత నిల్వ సదుపాయాలు,ప టిష్ట రక్షణ ఏర్పాట్లు కల్పించాలని కోరు తున్నారు. రైతుల కష్టార్జిత ఫలితమైన ధాన్యం వర్షాల బారిన పడటంతో జిల్లా లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లా కలెక్టర్ కె. హరితను కలిసిన బెల్లంపల్లి ఏరియా కొత్త జీఎం రమేష్



ప్రజా స్ఫూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీరమేష్ గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత ను జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏరియా పరిధిలోని బొగ్గు ఉత్పత్తి, కొత్త గనుల విస్తరణపై కలెక్టర్‌తో జీఎం సుదీర్ఘంగా చర్చించారు. బెల్లంపల్లి ఏరియా అభివృద్ధిలో గోలేటి ఓపెన్ కాస్ట్ గని ఎంతో కీలకమైనదని, దీనిని త్వరగా అందుబాటులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకతను జీఎం కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం ఏరియా పరిధిలో కేవలం ఒక్క 'ఖైరిగుర' ఉపరితల గని నుండి మాత్రమే బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులో ప్రారంభం కానున్న గనులు, ప్రస్తుతం ప్రతిపాదనల దశలో ఉన్న వివిధ మైనింగ్ ప్రాజెక్టుల వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్‌కు సమర్పించారు. కొత్త గనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వ పరంగా రావాల్సిన వివిధ రకాల అనుమతులు వేగంగా లభించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందించాలని జీఎం శ్రీరమేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# బిఆర్ఎస్ పాలనలో కుల వృత్తుల అభివృద్ధికి పెద్దపీట

* బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



ప్రజాస్ఫూర్తి, జీడిమెట్ల : బిఆర్ఎస్ పాలనలో కుల వృత్తుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ మండల్ స్వర్ణకార సంఘం నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి స్వర్ణకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి రోజు నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల వృత్తుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వివిధ సంక్షేమ పథకాలతో కులవృత్తులపై ఆధారపడి ఉన్న వారికి చేయూతనిస్తూ ఆదుకోవడం జరిగిందన్నారు. కులవృత్తుల అభివృద్ధికి పాటుపడిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఈ క్రమంలోనే గత 12 ఏళ్ల కాలంలో స్వర్ణ కారులతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేశామని, రానున్న రోజుల్లో కూడా కులవృత్తుల అభివృద్ధిలో నా సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏవీ శేషాచారి, నూతన అధ్యక్షులు చొల్లేటి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి ఎస్. నారాయణ చారి, కోశాధికారి శ్రీరామోజు మురళీధర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటరామయ్య చారి, సలహాదారులు గుండవెల్లి నాగేశ్వర్ చారి, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ చారి, ఉప సంయుక్త కార్యదర్శి కృష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి తావులేదు

*** గోదాంలు, జిన్నింగ్ మిల్లులను పరిశీలించిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా: కాటారం, ప్రజాస్ఫూర్తి : రైతులు తీసుకొచ్చే ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కాటారం మండలంలోని ఏఎంసీ గోదాం, రుద్ర కాటన్ మిల్లు, మీనాక్షి జిన్నింగ్ మిల్లును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. గోదాంలలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల శ్రమకు తగిన ఫలితం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో డీఎం రాములు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేడే వలిగొండలో డెల్టా స్కూల్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కుంభం




వలిగొండ, ప్రజాస్ఫూర్తి : వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డెల్టా స్కూల్ భవనాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం 11 గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు 1500 చదరపు గజాల విస్తీర్ణంలో 20 తరగతి గదులను అత్యాధునికంగా నిర్మించారు మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ క్లాస్ లను నిర్వహించేందుకు పాఠశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది డిజిటల్ క్లాసులను ఏసీ గదులలో సీసీ కెమెరాలు పర్యవేక్షణలో విద్యను అందించేందుకు డెల్టా హై స్కూల్ తగుఏర్పాట్లను చేసుకుంది సువిశాలమైన మైదానంలో ఈ పాఠశాలను నిర్మించారు 15 సంవత్సరాల నుండి ఈ పాఠశాలను నడుపుతున్నారు ఆది అనుభవంతో అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను నడుపుతూ ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలను సాధిస్తూ వస్తున్నారు. ఇంకా అనేకమంది విద్యార్థులు ఈ పాఠశాల నుండి డాక్టర్లు ఇంజనీర్లుగా ఎదిగారు ఆదే స్ఫూర్తితో విద్యార్థులను తీర్చిదిద్దాలన సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన నూతన పాఠశాల భవనాన్ని నిర్మించారు విద్యార్థులకు రక్షణగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నలువైపులా సీసీ కెమెరాలను అమర్చారు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించే ఈ పాఠశాల భవన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు పాల్గొని ఆశీస్సులు అందించాలని పాఠశాల కరస్పాండెంట్ పబ్బు శ్రీధర్ ప్రిన్సిపాల్ వెంకటేష్ కోరారు.

# జిల్లా విద్యాశాఖను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచాలి"

*** జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : జిల్లా విద్యాశాఖను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచడం కోసం మండల విద్యాధికారులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేసి, విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కేంద్రంలో మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలను మండల విద్యాధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న అన్ని చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజంలోని యువత , అన్ని వర్గాలకు తెలియజేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను 100 శాతం ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలన్నారు.ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో కల్పించే విద్యా సదుపాయాలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి, శ్రీహరి అయ్యంగార్, జానీ ఆఫ్ఘన్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# గ్రామసభలతో సమస్యల పరిష్కారం.. సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని గ్రామాలు, వార్డుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడమే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం రేగొండ మండలంలోని మైలారం గ్రామం, శాయంపేట మండలంలోని గట్ల కనపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలతో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ 9వ వార్డులో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభలు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సమర్థవంతమైన వేదికలని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతు సంక్షేమ పథకాలు సహా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరుతున్నాయో లేదో ప్రజలు పరిశీలించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచే సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టడం ద్వారా గ్రామాలు, పట్టణ వార్డులను మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరుతాయని ఆయన అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కింద నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

*** నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం నల్గొండ కార్పొరేషన్ లోని 10,11, 31, 32,,33,34,41 వ డివిజన్ లలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 11వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు, 31 వ డివిజన్ కార్పొరేటర్ కౌసర్, 33 వ డివిజన్ కార్పొరేటర్ రేగట్టే అండాలు లింగస్వామి, 34వ డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, 37 వ డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ నాయక్, జానయ్య, నాయకులు దోనాల నాగార్జున రెడ్డి, నకిరేకంటి సైదులు, ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగం

**: రంగు మల్లికార్జున్ గౌడ్**

జనగామ, ప్రజాస్ఫూర్తి : ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కరాటే ఎంతో ఉపయోగపడుతుందని విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్ లోని హేమనగర్‌లో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో జనగామ కు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి పలు బెల్ట్ గ్రేడింగ్‌లను సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, నిరంతర సాధన ఫలితంగానే విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. బెల్ట్ గ్రేడింగ్ లో డ్యాగరి మన స్విన్, మాట్ల జెస్సిక, సామ్యేల్ జాన్, వెన్నెల బ్రౌన్ బెల్ట్ సాధించగా, బండ శ్రీరాం, అవంతిక బ్లూ బెల్ట్, మహేశ్వరం కృతిక, అశ్విత్ చంద్ర, చెల్లోజు అక్షయ గ్రీన్ బెల్ట్, జూపల్లి లోహితాక్ష్, చెల్లోజు నిక్షిత ఆరంజ్ బెల్ట్ లను సాధించి అకాడమీకి పేరు తీసుకువచ్చారు. అనంతరం అకాడమీ చీఫ్ విద్యార్థులను అభినందిస్తూ, కరాటే కేవలం క్రీడ మాత్రమే కాదని, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే ఉత్తమ మార్షల్ ఆర్ట్ అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కరాటే శిక్షణ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత పెరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి ఆత్మరక్షణ కోసం కరాటే ను అభ్యసించాలని, లక్ష్యసాధన కోసం నిరంతరం సాధన చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో కరాటే మాస్టర్ కొయ్యడ ప్రసాద్, ఇన్‌స్ట్రక్టర్లు అక్షిత్, మణివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సొంత ప్లాటును రిజిస్ట్రేషన్ చేసి సంఘానికి అందజేత



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎస్సీ బేడ బుడగ జంగం సంఘానికి తన సొంత స్థలాన్ని విరాళంగా అందజేశారు. బుధవారం షాద్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్వయంగా హాజరైన ఎమ్మెల్యే, దస్తావేజులపై సంతకాలు చేసి 120 చదరపు గజాల స్థలాన్ని సంఘం పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. చేగూర్ రోడ్డులోని విశ్వసాయి వెంచర్‌లో ఉన్న ప్లాటును సంఘానికి అందజేస్తూ ఎమ్మెల్యే తన పెద్ద మనసును చాటుకున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలను ఎస్సీ బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సదుల ముత్యాలు తదితరులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈసందర్భంగాసంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమకు సహాయం చేస్తానని ఇచ్చిన మాటను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిలబెట్టుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంఘ అభివృద్ధికి ఆయన అందించిన సహకారం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్, ఉపాధ్యక్షుడు సదుల ముత్యాలు, కళ్లే ఉషయ్య, సలహాదారులు వానరాసి యాదయ్య, సదుల పెంటయ్య, సదుల నర్సింలు, తూర్పాటి జంగయ్య, సదుల బాలకృష్ణ, సదుల అంజయ్య, నాగుల పెంటయ్య, ప్రధాన కార్యదర్శి సదుల యాదయ్య, సదుల రామస్వామి, కోశాధికారి వానరాసి స్వామి, తూర్పాటి మేగలయ్య, కోఆర్డినేటర్ వానరాసి జగన్, కళ్లేం వెంకటయ్య, సాంస్కృతిక కార్యదర్శి తూర్పాటి దశరథ్, మిరియాల సోమయ్య, తూర్పాటి మల్లేష్, కార్యదర్శులు మొగుటం నర్సింలు, మొగుటం మల్లేష్, కళ్లేం లింగం, సిరివాటి మల్లేష్, తూర్పాటి యాదయ్య, కళ్లేం జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన పామాయిల్ తోట.. రైతుకు రూ.10 లక్షల నష్టం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా :మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో గురువారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. మాజీ సింగిల్ విండో చైర్మన్, రైతు పోల్నేని లింగారావుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి పామాయిల్ తోట పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో డ్రిప్ ఇరిగేషన్ పైపులు, వ్యవసాయ సామగ్రి, ఇతర పరికరాలు కూడా మంటల్లో కాలిపోయాయి. రంగాపురం శివారులో ఉన్న ఏడు ఎకరాల పామాయిల్ తోటలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రైతు కుటుంబ సభ్యులు, స్థానికులు వాటిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. గాలివేగానికి మంటలు వేగంగా వ్యాపించడంతో తోటలోని చెట్లు, డ్రిప్ వ్యవస్థ పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.10 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు రైతు పోల్నేని లింగారావు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా శ్రమించి అభివృద్ధి చేసిన పామాయిల్ తోట కళ్లముందే బూడిద కావడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన సమాచారం అందుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు సంఘటనా స్థలాన్ని సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. వేసవి కాలంలో వరుస అగ్నిప్రమాదాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న నేపథ్యంలో బాధిత రైతుకు ప్రభుత్వం అండగా నిలవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ ఏది?..


*** భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని రోజు రోజుకు మహిళలపై దాడులు జరుగుతున్నాయని భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో నిర్వహించిన 72వ భారత జాతీయ మహిళ సమైక్య ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ అనంతుల మల్లేశ్వరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరం మల్లేశ్వరి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు పరచడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని వాపోయారు. షీ టీం బృందాలు సంఖ్యను పెంచాలని పాఠశాల, కళాశాల బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ప్రధాన కూడళ్లల్లో మహిళలను, బాలికలను వేధిస్తున్న ఆకతాయిలను గుర్తించి కఠినంగా శిక్షించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకి 2500 ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉప్పునూతల కోటమ్మ, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ లక్ష్మి, దంతాల పద్మ రేఖ, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దేశగాని హేమలత, పొదిల వెంకటమ్మ, కోనేటి జయమ్మ, పి అలివేలు, పి మౌనిక, పసుపులేటి జ్యోతి, హైదరాబాద్ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

*** తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా డిమాండ్**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్ : మైనార్టీ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, తాగునీరు, పరిశుభ్రత, భద్రత , ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పేద , మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం ఈ సమస్యలను అత్యవసరంగా గుర్తించి, విద్యార్థుల సంక్షేమం కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా అభివృద్ధి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్య, భద్రత , సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## బెల్లంపల్లి ఏరియా నూతన జీఎం కు టీబీజీకేఎస్ ఘన సన్మానం

ప్రజా స్పూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) బెల్లంపల్లి ఏరియా ఆధ్వర్యంలో.. బెల్లంపల్లి ఏరియా నూతన జనరల్ మేనేజర్ (జీఎం) గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రమేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, కేంద్ర నాయకులు ఆర్. శ్రీనివాస్, కారణార్థం వెంకటేష్, ఆఫీస్ ఇన్‌చార్జ్ మహేందర్ లతో పాటు పిట్ కార్యదర్శులు బొంగు వెంకటేష్, మెరుగు రమేష్, గాజవేని శ్రీనివాస్, గణపతి, రవీందర్, చందర్, తిరుపతి, ఆసం పెల్లి మల్లేష్, సాలిగామ రవి, అజీమ్, దుంపల బాబు, ఖలీల్, పసుల శ్రీనివాస్, మర్రి సమ్మయ్య, దామెర అర్చన తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం

* బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

జీడిమెట్ల, ప్రజాస్పూర్తి : కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గురువారం జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ లోని బీరప్ప కామరాతి దేవాలయం సమీపంలో కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ని కోరారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే



కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పలు సామాజిక భవనాలను నిర్మించామన్నారు కురుమ సంఘం సామాజిక భవనం పనులు ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్నాయని, త్వరలోనే మిగిలిపోయిన పనులను పూర్తిచేసి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇంతకుముందు బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు నార్ల కంటి బాలయ్య, మాజీ అధ్యక్షులు చంద్రయ్య, చైర్మన్ బి.నరసింహ, పెద్ద కురుమ జి.యాదయ్య సెల్వోజి జి. సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్, నార్లకంటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు వి. యాదగిరి, చంద్రశేఖర్, ఈకే. శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మహేందర్, సంయుక్త కార్యదర్శి ఎన్.శంకర్, కోశాధికారి ఎన్. జగదీష్ కుమార్, వైస్ చైర్మన్ బాలరాజు, మల్లేష్, సలహాదారులు ఎన్. నాగేష్, ఎన్.పెంటయ్య, కె. అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.వేణు, కుల బాంధవులు నార్ల కంటి నరసింహ, నార్ల కంటి కుమార్, నార్ల కంటి ఎట్టయ్య, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "స్ప్రింట్ డయాగ్నస్టిక్స్" మొదటి వార్షికోత్సవం

జీడిమెట్ల, ప్రజాస్పూర్తి : జీడిమెట్ల డివిజన్ సుచిత్రలోని స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలో రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతిక మార్పులతో "రోగ నిర్ధారణ, రోగానికి చికిత్సలో




బయో ఫైర్ అనే నూతన టెక్నాలజీతో అత్యుత్తమ సేవలను అందించడం ప్రజల పట్ల వారికి ఉన్న సేవా దృక్పదాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రజా సేవలో అద్భుత టెక్నాలజీతో ముందుకు సాగుతున్న "స్ప్రింట్ డయాగ్నొస్టిక్స్" మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం స్ప్రింట్ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన వెల్నెస్ ఫ్యామిలీ కార్డ్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్ప్రింట్ డయాగ్నొస్టిక్ ఎండి డాక్టర్ భరత్ రెడ్డి, స్ప్రింట్ డయాగ్నొస్టిక్ సీవోవో తరుణ్ ఆదిత్య, డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, డాక్టర్ కార్తీక్, ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఆటో బలరాం, నదీమ్ రాయ్, చంద్ర శేఖర్ రెడ్డి, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, డీజే రమేష్, బాబీ, మహేష్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## JEEలో డేటా లీక్ ఆందోళనలు.. 'కాక్రోచ్ జనతా పార్టీ' విమర్శలు

జేఈఈ (అడ్వాన్స్‌డ్) 2026 ఫలితాలకు సంబంధించి క్లౌడ్ స్టోరేజి కన్ఫిగరేషన్‌లో సమస్య కారణంగా విద్యార్థుల వ్యక్తిగత వివరాలు బహిర్గతం కావడంపై కాక్రోచ్ జనతా పార్టీ స్పందించింది. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించింది. దేశ విద్యా వ్యవస్థను, డిజిటల్ మౌలిక సదుపాయాలను అసమర్థ వ్యక్తులు నడిపిస్తున్నారనడానికి తాజా పరిణామం ఓ నిదర్శనమని ఆరోపించింది. దిల్లీలో మీడియా సమావేశంలో సీజేపీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ''ఫలితాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థుల ఫొటోలతోపాటు పేర్లు, ఫోన్ నంబర్లు బహిర్గతమయ్యాయి. ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలకు నిపుణులను అందించిన దేశంలో.. ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి




అసమర్థంగా వ్యవహరిస్తున్నారు. కనీస వ్యవస్థలకు రక్షణ కల్పించలేకపోతున్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం'' అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలకు శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక సామర్థ్యం ఉన్న వ్యక్తులు అవసరమని అన్నారు. మరోవైపు, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అమెరికా నుంచి జూన్ 6న దిల్లీకి రానున్నారు. అనంతరం తన మద్దతుదారులతో కలిసి జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారవచ్చనే ఊహాగానాలను సీజేపీ ప్రతినిధులు తోసిపుచ్చారు. శాంతియుత నిరసనకే తాము కట్టుబడి ఉన్నామన్నారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొంటారని తెలిపారు.

## రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి.. ప్రాణాలు కాపాడి!

ఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలోని ఓ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో విదేశీయులు సహా 21 మంది మృతి చెందారు. ఆ సమయంలో సమీపంలోనే ఉన్న పరుపుల దుకాణం యజమాని రియాజుద్దీన్ మన్సూరి, అతని కుమారుడు అర్మాన్ సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత దిగజారేదే! క్లిష్ట సమయంలో వారు మానవత్వం చాటుకున్నారు. తమ దుకాణంలోని రూ.2 లక్షలకుపైగా విలువైన కొత్త పరుపులను, దుప్పట్లను.. ఘటనాస్థలం వద్ద నేలపై పర్చారు. అక్కడున్నవారూ తలో చేయి వేశారు. దీంతో భవనంలో చిక్కుకున్న అనేక మంది సురక్షితంగా బయటకు దూకగలిగారు. ''అగ్ని ప్రమాదం గురించి తెలిసిన వెంటనే.. ఘటనాస్థలానికి చేరుకున్నాను. అప్పటికే కింది అంతస్తు మొత్తం మంటల్లో చిక్కుకుంది. పైఅంతస్తుల్లో చిక్కుకున్నవారు.. తాము కిందకు దూకాలా? అని అరుస్తూ ఉన్నారు. దీంతో వెంటనే దుకాణం నుంచి 20 22 పరుపులు, దుప్పట్లు తీసుకొచ్చి భవనం బయట నేలపై పర్చాం'' అని 'పీటీఐ' వార్తాసంస్థకు అర్మాన్ తెలిపారు. ''మృతదేహాలు, క్షతగాత్రుల తరలింపు కోసం బెడ్‌షీట్లు సహా రూ.2 లక్షల సామగ్రి ఇచ్చాం. మానవత్వం కోణంలో అందరూ సమానమే. తోటివారికి సాయం చేయడం నా కర్తవ్యం'' అని రియాజుద్దీన్ చెప్పారు. ఈ కుటుంబం దాదాపు నాలుగు దశాబ్దాలుగా హోటల్‌కు ఎదురుగా పరుపుల దుకాణం నడుపుతోంది. పలువురు స్థానికులూ తమవంతు రెస్క్యూ చర్యల్లో పాల్గొన్నారు. వసీమ్ రాజా అనే వ్యక్తి.. క్షతగాత్రులకు సీపీఆర్ చేశారు. తాను ఓ ఆస్పత్రిలో పనిచేస్తున్నానని, ఆ అనుభవంతో సాయం అందించినట్లు ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి కొంతమంది.. ఘటనాస్థలం నుంచి మృతదేహాలు, క్షతగాత్రులను తరలించారు. ఇదిలా ఉండగా.. విపత్కర పరిస్థితుల్లో మానవత్వం



చాటుకున్న రియాజుద్దీన్, అర్మాన్‌లపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇటువంటి గొప్ప పనులను అభినందించాలని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని నెటిజన్లు కోరారు. అదేవిధంగా వారికి జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలన్నారు.

## 2013లోనే సునామీ వచ్చింది: రాహుల్ గాంధీకి భాజపా కౌంటర్

దేశంలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని, కీలక వ్యవస్థల్లో అంతర్గతంగా అసంతృప్తి పెరుగుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ముమ్ముందు వారు ప్రజా వ్యతిరేకతను అణచి వేయటానికి ఎమర్జెన్సీని విధించినా విధించొచ్చని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై భాజపా నుంచి తీవ్ర స్పందన వచ్చింది. ప్రజలను భయపెట్టి బతకొద్దని రాహుల్‌కు చురకలు వేసింది. ఆర్థిక సునామీ 2013లోనే వచ్చిందని, ఇప్పుడు కాదంటూ కమలం పార్టీ నేత అమిత్ మాలవీయ సుదీర్ఘ పోస్టు పెట్టారు. కాంగ్రెస్ వినాశనాన్ని సృష్టిస్తే.. భాజపా దృఢంగా ముందుకెళ్తోందన్నారు. ''రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు భిన్నంగా వాస్తవ



పరిస్థితి ఉంది. ఆర్థిక వ్యవస్థ బయటి నుంచి షాక్ ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ నిస్సహాయంగా లేదు. ఈ దశాబ్ద కాలంలో ఆ షాక్‌లను తట్టుకొనే వ్యవస్థలను నిర్మించాం. విద్యుత్ వినియోగం, వాహనాల విక్రయాలు పెరుగుతున్నాయి, ఈవే బిల్ జనరేషన్‌లో పెరుగుదల ఉంది. ద్రవ్యోల్బణం అదుపులో ఉంది. ఆహారం, విదేశీ మారకద్రవ్య నిల్వలు సరిపడా ఉన్నాయి. భారత్ దృఢంగా ముందుకు వెళ్తోందనడానికి ఇవన్నీ సంకేతాలు. 2011 నుంచి 2013 మధ్యలో రూపాయి 36 శాతం కుంగింది. విదేశీ మారక నిల్వలు 294 బిలియన్ డాలర్ల నుంచి 256 బిలియన్ డాలర్లు పడిపోయాయి'' ''ద్రవ్యోల్బణం సంగతి సరేసరి. ఆర్థిక సునామీ అప్పుడే వచ్చింది. కాంగ్రెస్ (Congress) దేశాన్ని బలహీనపరిచింది. కొవిడ్, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ముడిచమురు ధరలు, సరఫరా అంతరాయలు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వంటి షాక్‌లు తగిలినా తట్టుకొనేలా దేశాన్ని మోదీ ప్రభుత్వం బలోపేతం చేసింది. ప్రజలను భయపెట్టి బతక్కండి'' అని ఎక్స్ వేదికగా మాలవీయ కౌంటర్ ఇచ్చారు.

## ఇలా ఎంపిక చేస్తే.. అర్హులైన అభ్యర్థులకు నష్టమే: సుప్రీం కోర్టు



ఉద్యోగాలకు నిర్దేశించిన విద్యార్హతల కన్నా ఎక్కువ క్వాలిఫికేషన్ ఉన్నవారిని అనుమతించడం.. అర్హులైన అభ్యర్థులకు నష్టం కలిగిస్తుందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఓ బ్యాంకు అటెండెంట్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశిస్తూ మద్రాస్ హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేస్తూ.. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ ఉద్యోగి తాను గ్రాడ్యుయేట్ అనే విషయాన్ని దాచిపెట్టి.. ప్రత్యేకించి 10వ తరగతి వరకు అర్హత ఉన్న అభ్యర్థులకు కేటాయించిన ఉద్యోగంలో చేరారనే విషయాన్ని హైకోర్టు విస్మరించిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ ఉద్యోగిని తొలగిస్తూ బ్యాంకు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. నిర్దేశించిన విద్యార్హతలకు అనుగుణంగానే అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు దక్కాలని తెలిపింది. ''ఉద్యోగ అవకాశాలకు సంబంధించి విద్యార్హతలకు నిర్దిష్ట పరిమితి పెట్టడం వెనుక సహేతుక, న్యాయమైన కారణాలు ఉన్నాయి. ఆయా పరిస్థితుల కారణంగా ఉన్నత విద్య చదవలేని వ్యక్తులకు ఉపాధి కల్పించడం కోసం ఇలా చేశారు. అటువంటి వ్యక్తుల కోసం ప్రభుత్వం కొన్ని కేటగిరీల పోస్టులను రిజర్వ్ చేయడం సమర్థనీయమే. తద్వారా వారు.. ఎక్కువ

## నిన్న శిందే స్టైల్.. ఇప్పుడు చడ్డా మోడల్: పార్లమెంట్‌లోనూ దీదీకి షాక్ తగలనుందా?

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమే షాక్ ఇచ్చిందనుకుంటే.. ఇప్పుడు నేతల ఫిరాయింపులు తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ని కంగుతినిపిస్తున్నాయి. ఇప్పటికే తొలిసారి ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలో 58 మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. రితబ్రతను శాసనసభా పక్ష నేతగా గుర్తించారు. ఇప్పుడు పార్లమెంట్‌లోనూ అదే పరిస్థితి ఎదురుకానున్నట్లు కనిపిస్తోంది. అక్కడ రాఘవ్ చడ్డా మోడల్ రిపీట్ కానుందని వార్తలు వస్తున్నాయి. పార్లమెంట్‌లో భాజపా, కాంగ్రెస్ తర్వాత టీఎంసీకి ఉన్న ఎంపీల సంఖ్యే ఎక్కువ. రెండు సభల్లో కలిపి తృణమూల్‌కు 42 మంది సభ్యులు ఉన్నారు. లోక్‌సభలో 29 మంది ఎంపీలు ఉండగా.. మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పార్లమెంటరీ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు వీరిలో మెజార్టీ సభ్యులు అసమ్మతి వర్గానికి మద్దతుగా నిలిస్తే.. అది అభిషేక్ నాయకత్వానికి సవాలు కానుంది. అలాగే జాతీయస్థాయిలో పార్టీ స్వరూపం మారనుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కేంద్రంలోని భాజపాపై పోరాడేందుకు ఏర్పడిన ఇండియా బ్లాక్‌లో పార్టీ గళం బలహీనపడనుంది. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం అనర్హత వేటు పడకుండా, ప్రత్యేక వర్గంగా గుర్తింపుపొందాలంటే మూడింట రెండు వంతుల మెజారిటీ తప్పనిసరి. ఆప్ నుంచి రాఘవ్ చడ్డా సహా పలువురు రాజ్యసభ ఎంపీలు ఇవే లెక్కలతో భాజపాలో చేరారు. పార్టీ మారినా ఉప ఎన్నికలు జరగకుండా ఉండాలంటే.. లోక్‌సభలో 29 మంది టీఎంసీ ఎంపీల్లో 19 మంది, రాజ్యసభలో 13 మందిలో 9 మంది పార్టీని ఫిరాయించాలి. ఈ పార్టీ మార్పు అంశంపై జరుగుతోన్న చర్చలపై తొమ్మిది మంది లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు ఆసక్తి ప్రదర్శించారట. కోల్‌కతా వ్యవహారాన్ని శిందే మోడల్‌తో చక్కబెట్టారని, ఇప్పుడు దిల్లీకి చడ్డా మోడల్ ను రూపొందిస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మునిగిపోతున్న నౌకలో ఒంటరిగా మిగలాలని ఎవరూ కోరుకోరని వ్యాఖ్యానించాయి. కొందరు తృణమూల్ ఎంపీలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని సమాచారం. ప్రస్తుతం లోక్‌సభలో భాజపాకు



ఉన్న బలం 240. మెజార్టీ మార్క్ 272. ప్రాంతీయ పార్టీల మద్దతుతో కేంద్రంలో అధికారంలో కొనసాగుతోంది. ఇప్పుడు ఫిరాయింపుల ద్వారా ఎంపీలు వచ్చి చేరితే.. భాజపా సంఖ్యాబలం పెరిగి, మిత్రపక్షాలపై ఆధారపడే పరిస్థితి తగ్గొచ్చని తెలుస్తోంది.

## హైదరాబాద్ శివారులో పెట్రోల్ ట్యాంకర్ బీభత్సం.. హైఅలర్ట్

హైదరాబాద్: నగర శివారు పెద్ద అంబర్‌పేట సమీపంలో ఆయిల్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. పెట్రోల్‌తో వెళ్తున్న ట్యాంకర్.. లక్ష్మారెడ్డిపాలెం వద్ద రెండు కార్లను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కార్లు రెండూ ధ్వంసమయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్పంగా గాయపడ్డారు. ట్యాంకర్ క్యాబిన్‌లో ఓ వ్యక్తి చిక్కుకోవడంతో అతడిని రక్షించేందుకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అతికష్టంపై అతడిని బయటకు తీశారు. ఆ వ్యక్తి కాలికి తీవ్రగాయం కావడంతో అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ట్యాంకర్ నుంచి పెట్రోల్ లీకవుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఘటనాస్థలిలో హైఅలర్ట్ ప్రకటించారు. పెట్రోల్ ట్యాంకర్ సమీపంలోకి ఎవరినీ రానివ్వకుండా చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో విజయవాడహైదరాబాద్ హైవేపై భారీగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనాలను పోలీసులు జాతీయ రహదారి నుంచి సర్వీసు రోడ్డులోకి మళ్లిస్తున్నారు.

## సీబీఎస్ఈ పోర్టల్‌పై క్లాడ్ ఏఐ టూల్స్ దాడి..!

సీబీఎస్ఈ ఈ ఏడాది 12వ తరగతి పరీక్షల మూల్యాంకనం కోసం తీసుకొచ్చిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ వ్యవస్థ తీవ్ర చర్చనీయాంశమైంది. జవాబు పత్రాలు మారిపోయాయంటూ కొందరు విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో దుమారం రేగింది. సీబీఎస్ఈ పోర్టల్ ఘటనపై దర్యాప్తు జరిపేందుకు ఐఐటీ కాన్పూర్, ఐఐటీ మద్రాస్ నిపుణులతో కూడిన ఉన్నతస్థాయి ప్యానెల్‌ను కేంద్రం నియమించింది. సీబీఎస్ఈ, ఓఎస్ఎం పోర్టల్స్‌లో బలహీనతలు గుర్తించి చొరబడేందుకు శక్తిమంతమైన క్లాడ్ టూల్స్ వినియోగించారని ఆ కమిటీ గుర్తించిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సమీక్షలో భాగంగా ఈ ఉన్నతస్థాయి ప్యానెల్ పలు అంశాలను గుర్తించింది. 12వ తరగతి పరీక్షల మూల్యాంకనం కోసం తీసుకొచ్చిన డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఓఎస్ఎంను నిర్వహిస్తున్న కోఎంఫ్ట్ ఎడ్యుటెక్ సంస్థకు ఆ పోర్టల్‌ను సురక్షితంగా ఉంచేందుకు కావాల్సిన నైపుణ్యం, అవగాహన లేనట్లు కనుగొందని సమాచారం. దీంతో ప్రభుత్వం జోక్యం చేసుకుంది. ఓఎస్ఎం డేటాను అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇండియా విభాగానికి తరలించింది. కాగా, కొంత ఆలస్యం తర్వాత సీబీఎస్ఈ వెరిఫికేషన్, రీవాల్యుయేషన్ పోర్టల్ లైవ్‌లోకి వచ్చింది. దీనికి నిపుణుల బృందం ప్రయత్నమే కారణమని తెలుస్తోంది.

# సినిమా

## ఆ కష్టానికి ప్రతిఫలమే ‘పెద్ది’ విజయం.. చిరంజీవి పోస్ట్



తాను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా తన మనసంతా ‘పెద్ది’ దగ్గరే ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన ‘పెద్ది’ నేడు ప్రేక్షకుల ముందుకువచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఒక తండ్రిగా, నటుడిగా తనకెంతో గర్వంగా ఉందంటూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఈసందర్భంగా చిత్రబృందాన్ని అభినందించారు. ‘‘నేను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా కూడా నా మనసంతా “పెద్ది” దగ్గరే ఉంది. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం, పెట్టిన శ్రద్ధాసక్తులు అన్నీ దగ్గర నుంచి చూశాను. ఈ రోజు ప్రేక్షకుల ప్రేమ, ప్రశంసలు చూస్తుంటే ఒక తండ్రిగా మాత్రమే కాదు, ఒక నటుడిగా కూడా ఎంతో గర్వంగా అనిపిస్తోంది. ‘పెద్ది’ పాత్రలో పూర్తిగా లీనం కావడానికి తను అహర్నిశలు చేసిన కృషి, పట్టుదల, నిజాయతీ ప్రతి సన్నివేశంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ కష్టానికి దక్కిన ప్రతిఫలమే ఈ విజయం’’ అని రామ్ చరణ్‌ను చిరంజీవి ప్రశంసించారు. ‘‘ఇలాంటి అద్భుతమైన కథను రాసి, అంతే అద్భుతంగా తెరపై ఆవిష్కరించిన దర్శకుడు బుచ్చిబాబుకు ప్రత్యేక అభినందనలు. అలాగే తన తొలి చిత్రాన్నే ఇంత భారీ స్థాయిలో, ఎలాంటి రాజీ లేకుండా నిర్మించిన నిర్మాత వెంకట సతీశ్ కిలారుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటించిన నా మిత్రుడు, ‘కరునాడ చక్రవర్తి’ శివరాజ్ కుమార్‌కు, అప్పలసూరి పాత్రలో అద్భుతంగా జీవించిన నా సోదర సమానుడు జగపతిబాబుకు అభినందనలు. అద్భుతమైన పాటలు, హృదయాన్నికదిలించేలా నేపథ్య సంగీతాన్ని అందించిన ఏఆర్ రెహమాన్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమా విజయంలో భాగమైన జాన్వీ కపూర్, దివ్యేందుతో పాటు సాంకేతిక నిపుణులందరికీ కంగ్రాట్స్..’’ అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ‘పెద్ది’ సాధించిన ఈ ఘన విజయం తెలుగు సినిమాకి గర్వంగా నిలవాలని, మరెన్నో మైలురాళ్లు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.



## శ్రీవారి సేవలో అచ్చియమ్మ

పెద్ది రిలీజ్ సందర్భంగా హీరోయిన్ జాన్వీకపూర్ గురువారం తిరుమలలో సందడి చేసింది. సీనియర్ హీరోయిన్ మహేశ్వరితో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన వెళ్లి వెంక-టేశ్వర స్వామిని దర్శించుకుంది. సుప్రభాత సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించింది. శ్రీవారి దర్శనానంతరం ఆమెకు రంగనాయకుల మండపంలో అర్చకులు స్వామి-వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తన తల్లి పుట్టిన రోజుతో పాటు కొత్త సినిమాలు విడుదలైన ప్రతిసారి జాన్వీ తిరుమల-ను దర్శించుకుంటూ వస్తోంది. ఆ సెంటిమెంట్‌ను పెద్ది రిలీజ్ సందర్భంగా కొనసాగించింది. తన పెళ్లి కూడా తిరుపతిలోనే చేసుకుంటానని, ఇక్కడే సెటిలవుతానని పలు సందర్భాల్లో చెప్పింది ఈ చిన్నది.



## ఒప్పుకోని తప్పుకుందట

మెగా 158 పాన్ ఇండియన్ మూవీలో మలయాళ బోల్డ్ బ్యూటీ హనీ రోజ్ ఓ ఇంపార్టెంట్ రోల్‌లో కనిపించబోతున్నట్లు వార్తలు వినిపించాయి. గ్లామర్‌కు స్కోప్ ఉన్న ఓ నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించనుందంటూ ప్రచారం జరిగింది. మెగాస్టార్ సినిమాలో ఛాన్స్ కావడంతో కథ విన్న వెంటనే సినిమాకు ఓకే చెప్పిందట. అడ్వాన్స్ కూడా తీసుకుందట. డేట్స్ ఇష్యూస్ కారణంగా ఈ సినిమా నుంచి తప్పుకుందట. ఓ మలయాళ సినిమాతో మెగా 158 డేట్స్ క్లాష్ కావడంతో తాను తీసుకున్న అడ్వాన్స్‌ను తిరిగి ఇచ్చేసిందట. ప్రస్తుతం ఆమె చేతిలో ఒక్క సినిమా కూడా లేదని.. డేట్స్ క్లాష్ సమస్య కాదని కొందరు ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. మెగా స్టార్ సినిమాలో నటించొద్దంటూ ఓ సీనియర్ ఒత్తిడి తీసుకొచ్చాడని, అతడి వల్లే హనీ రోజ్ అడ్వాన్స్ తిరిగి ఇచ్చేసినట్లు చెబుతున్నారు. ఆ హీరో ఎవరన్నది అభిమానుల్లో ఆసక్తికరంగా మారింది.

## నా జర్నీ అక్కడే ఆగిపోయేది

అనుపమ పరమేశ్వరన్ అంటేనే అచ్చ తెలుగు అమ్మాయి అనేంతగా మారిపోయింది. హీరోయిన్‌గా టాలీవుడ్‌లో సెటిలైంది కూడా. అయితే కెరీర్ ఆరంభంలో తనకు ఎదురైన కష్టాలపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసింది. ప్రేమమ్ సినిమాకు ఆడిషన్స్ జరుగుతున్నాయని తెలిసి అటెండయ్యా. మేకర్స్ నాకు ఓ డైలాగ్ ఇచ్చారు. కాలేజీ రోజుల్లో నాటకాలు వేసిన అనుభవంతో నా స్టైల్‌లోనే ఎలాంటి ఎమోషన్స్ లేకుండా ఆ డైలాగ్ చెప్పేశా. దీంతో డైరెక్టర్ కోపమై యాక్టింగ్‌కు పనికిరానని మొహం మీదే చెప్పేశారు. అప్పుడు కన్నీళ్లు ఆగలేదు. ఏడుస్తూనే ఇంటికి వెళ్లిపోయా. కానీ 15 రోజుల తర్వాత మరోసారి ఆడిషన్స్‌కు రమ్మని కబురొచ్చింది. డిఫరెంట్ స్టైల్‌లో కెమెరా ముందు నటించి చూపించా. నా యాక్టింగ్ చూసి డైరెక్టర్ ఇంప్రెస్ అయ్యి అవకాశమిచ్చారు. రెండోసారి ఆడిషన్‌కు రాకపోయుంటే నా జర్నీ అక్కడే ఆగిపోయిండేది" అని చెప్పుకొచ్చింది అనుపమ. ప్రస్తుతం భోగి, క్రేజీ కళ్యాణంతో పాటు మరో రెండు సినిమాలు చేస్తోంది ఈ ముద్దుగుమ్మ.



అనుపమ పరమేశ్వరన్

## ఓటీటీలోకి అతిరథి

బాసిల్ జోసెఫ్, టోవినో థామస్ హీరోలుగా నటించిన మలయాళ బ్లాక్‌బస్టర్ మూవీ అతిరథి ఓటీటీలోకి వచ్చేస్తోంది. ఈ యాక్షన్ కామెడీ మూవీ సోనీలివ్ ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతుంది. ఇందులో సర్వంమాయ ఫేమ్ రియా శిబు హీరోయిన్‌గా నటించింది. కేవలం రూ. 30 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ యాక్షన్ కామెడీ మూవీ థియేటర్లలో రూ.60 కోట్లకుపైగా వసూళ్లను రాబట్టింది. ఈ జూన్ నెలలోనే ఈ సినిమా రిలీజ్ కానున్నట్లు ఓటీటీ ప్లాట్‌ఫామ్ గురువారం అఫీషియల్‌గా ప్రకటించింది. మలయాళంతో పాటు తెలుగులోనూ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించింది. జూన్ 12 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. బాసిల్ జోసెఫ్ హీరోగా నటిస్తూనే స్వయంగా నిర్మించారు. అరుణ్ అనిరుధన్ దర్శకత్వం వహించాడు.

## ముచ్చటగా మూడో పెళ్లి

లేటు వయసులో ఘాటు ప్రేమ అంటే ఇదేనేమో. అందుకు బాలీవుడ్ సూపర్‌స్టార్ అమీర్ ఖాన్ సరిపోతారనడంలో సందేహమే లేదు. ఆయన ముచ్చటగా మూడో పెళ్లికి సిద్ధమయ్యారు. త్వరలో తన ప్రేయసి గౌరీ స్ప్రట్‌ను వివాహమాడనున్నట్లు సమాచారం. జులై 5న వీరిద్దరూ పెళ్లి పీటలెక్కనున్నట్లు తెలుస్తోంది. అమీర్ ఖాన్ ఇప్పటికే రీనా దత్తా, కిరణ్ రావులను వివాహమాడి విడాకులిచ్చారు. అయితే గౌరీకి ఇప్పటికే ఏడేళ్ల వయసున్న బిడ్డ కూడా ఉండగా ఆమెతో ఏడడుగులు వేసేందుకు సిద్ధమయ్యారు. తన ప్రేయసిని గతేడాది 60వ పుట్టిన రోజు సందర్భంగా అమీర్‌ఖాన్ మీడియాకు పరిచయం చేశారు కూడా. తన ప్రొడక్షన్ హౌస్‌లో ఆమె పని చేస్తున్నట్లు చెప్పారు. కాగా బెంగళూరుకు చెందిన గౌరీ 2004లో లండన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ది ఆర్ట్స్‌లో ఫ్యాషన్ కోర్సు ఎఫ్‌డీఏ స్టైలింగ్ అండ్ ఫొటోగ్రఫీ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె ముంబైలో BBlunt అనే సెలూన్‌ను నిర్వహిస్తున్నారు.




## ‘ధురంధర్’పై ముకేశ్ అంబానీ ప్రశంసలు



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన ‘ధురంధర్’ ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. ‘‘2024లో ‘స్త్రీ 2’, 2025లో ‘ధురంధర్’, 2026లో ‘ధురంధర్: ది రివెంజ్’ చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ ‘ధురంధర్’, ‘ధురంధర్: ది రివెంజ్’ బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి’’ అని లేఖలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి భాగం, భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని ముకేశ్ అంబానీ తెలిపారు. థియేటర్లలో 15 వారాల పాటు హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయన్నారు. ఆ తర్వాత భారీ అంచనాల మధ్య విడుదలైన రెండో భాగం.. మొదటి సినిమా నెలకొల్పిన రికార్డులన్నింటినీ బద్దలు కొట్టిందని తెలిపారు. ఇది తిరుగులేని విజయమని వ్యాఖ్యానించారు. ఈ సినిమాలు రూ.3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి.. మొత్తం దేశ థియేట్రికల్ ఆదాయంలో 40శాతం వాటాను దక్కించుకున్నాయని ప్రశంసించారు.

## అనిల్ రావిపూడి క్రేజీ మూవీ స్క్రిప్ట్ పూర్తి.. త్వరలోనే సెట్స్‌పైకి..



యద్దనపూడి: ఈ ఏడాది సంక్రాంతికి ‘మన శంకర వరప్రసాద్‌గారు’ చిత్ర విజయంతో మంచి జోష్ మీదున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. మరోసారి సంక్రాంతే లక్ష్యంగా సినిమాను తీసుకొచ్చేందుకు సిద్ధవుతున్నారు. వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కీలక పాత్రల్లో మూవీ రూపొందించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. తన స్వగ్రామం బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం చిలుకూరివారిపాలెంలో గురువారం శ్రీఆంజనేయస్వామి సన్నిధిలో పండితుల నేతృత్వంలో నూతన మూవీ స్క్రిప్ట్‌నకు పూజలు చేయించారు. మల్టీస్టారర్ చిత్రానికి అనిల్ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన స్క్రిప్ట్‌నకు పసుపు, కుంకుమ అద్ది తన తల్లిదండ్రులు రావిపూడి బ్రహ్మయ్య, అనంతలక్ష్మి చేతులమీదుగా ఆయన అందుకున్నారు. వెంట ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాయికృష్ణ, రచయిత నారాయణ, కోడైరెక్టర్ సూర్య, ఎడిటర్ తమ్మిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలుకూరివారిపాలెంలో సందడి నెలకొంది. అనంతరం పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలోనూ నూతన చిత్రం విజయవంతం కావాలని స్క్రిప్ట్‌నకు పూజలు చేశారు. జులై లేదా ఆగస్టు నుంచి ఈ సినిమా మొదలయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. సంగీత దర్శకుడిగా జి.వి.ప్రకాశ్‌కుమార్‌ని ఎంపిక చేశారు. తాను రూపొందిస్తున్న కథల్ని దృష్టిలో ఉంచుకుని, ఎప్పటికప్పుడు సంగీత దర్శకుల్ని మారుస్తుంటారు అనిల్ రావిపూడి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.